


www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

శుక్రవారం | 21 | ఆగస్టు | 2026 | పేజీలు: 08


డిసెంబర్ 9నాటికి మిర్యాలగూడ నియోజకవర్గంలోని పార్టీ కోసం పని చేసే వారికీ అండగా ఉంటానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. గురువారం స్థానిక ఎస్పీ కన్వెన్షన్ లో జరిగిన మిర్యాలగూడ నియోజకవర్గం మండలాల, పట్టణ కాంగ్రెస్, అనుబంధ సంఘాల బాధ్యులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న డిసెంబర్ 9కి అన్ని నామినేట్ పోస్టులు భర్తీ చేస్తానన్నారు. నాయకులు, కార్యకర్తలు ఇబ్బంది పడకుండ చర్యలు తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ, బిఎల్ఆర్ అంటే ఏమిటో చేసి చూపెడ్తానన్నారు. ఇదే ఐక్యత కొనసాగించి పార్టీ బలోపేతంకు కృషి చేయాలన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని రాష్ట్ర శాసనమండలి చీఫ్ విప్ బల్మూరు వెంకట్ అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు.

## కష్టపడ్డోళ్లకే

# పదవులు

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** డిసెంబర్ 9నాటికి మిర్యాలగూడ నియోజకవర్గంలోని పార్టీ కోసం పని చేసే వారికీ అండగా ఉంటానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. గురువారం స్థానిక ఎస్పీ కన్వెన్షన్ లో జరిగిన మిర్యాలగూడ నియోజకవర్గం మండలాల, పట్టణ కాంగ్రెస్, అనుబంధ సంఘాల బాధ్యులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న డిసెంబర్ 9కి అన్ని నామినేట్ పోస్టులు భర్తీ చేస్తానన్నారు. నాయకులు, కార్యకర్తలు ఇబ్బంది పడకుండ చర్యలు తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ, బిఎల్ఆర్ అంటే ఏమిటో చేసి చూపెడ్తానన్నారు. ఇదే ఐక్యత కొనసాగించి పార్టీ బలోపేతంకు కృషి చేయాలన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని రాష్ట్ర శాసనమండలి చీఫ్ విప్ బల్మూరు వెంకట్ అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. గత పాలనలో ..మిగతా 2లో





## వర్షపు నీటిని

# ఒడిసిపట్టి

### ఫారం పాండ్ల నిర్మాణంతో భూగర్భ జలాలను పెంపొందించాలి

### ఎల్‌నినో ప్రభావంతో వరికి బదులుగా రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి, అక్షిత ప్రతినిధి:** వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడంతో పాటు వ్యవసాయ అవసరాలకు నీటిని అందుబాటులో ఉంచేందుకు ఫారం పాండ్లు ఉపయోగపడతాయని, కాబట్టి ..మిగతా 2లో

# ఆరుతడి సాగు మేలు



### మసీదు గూడెం గ్రామ రైతులకు అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్...

2

### భవిష్యత్తులో నీటి లభ్యతపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

### యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

## పొంగులేటి పర్యటనకు

# పకడ్బందీ ఏర్పాట్లు

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

### ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

2





# సింహపురి సమస్యల తోరణం

### డి.బ్లాక్‌లో సమస్యలపై ఎమ్మెల్సీకి వినతి

### అభివృద్ధికి నోచుకోని సింహపురి కాలనీ డి బ్లాక్ ఏరియాలోసమస్యల వలయంలో డి.బ్లాక్ ఏరియా

### సమస్యలు పరిష్కరించాలంటూ ఎమ్మెల్సీకి వినతిపత్రం అందజేసిన డి బ్లాక్ కాలనీవాసులు

**కుత్బుల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** సైబరాబాద్ కార్పొరేషన్ కుత్బుల్లాపూర్ జూన్ దుండిగల్ సర్కిల్ పరిధి బౌరంపేట్ సింహపురి కాలనీ డీ బ్లాక్ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు కు ఆయన కార్యాలయంలో కాలనీ సభ్యులు సమక్షంలో వినతిపత్రం ..మిగతా 2లో

## కష్టపడ్డోళ్లకే పదవులు



మొదటి పేజీ తరువాయి...

బిఆర్ఎస్ వాళ్లు వాళ్లకే రుణాలు ఇప్పుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అలాకాదని, ప్రతి ఒక్కరికి రుణ అవకాశం ఇస్తుందన్నారు. ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలో ప్రతి గ్యారంటీ అమలు చేశామని, చేస్తున్నామన్నారు. మొదటి దశలో ఎస్ఐఆర్ లో అసలు ప్రక్రియ 30,000 ఓట్లు సక్రమంగా లేవని పక్కన పెట్టారని 25,000 డబల్ అని పక్కన పెట్టారని నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ కో ఆర్డినేటర్ కప్పు శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల సంఘం బిజెపికి అనుబంధ సంస్థగా మారిందని ఆయన ఆరోపించారు. రాజీవ్ గాంధీ ఆడియో విజ్వల్ ను డిసిసి అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత ఆవిష్కరించి మాట్లాడుతూ బ్రిటిష్ వారికీ తొత్తులు బిజెపి పూర్వీకులు అన్నారు. నిజమైన దేశభక్తుల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ప్రభుత్వ పథకాలు కాంగ్రెస్ కార్యకర్తలకు అందడం లేదు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుండు నరేందర్ అన్నారు. మిర్యాలగూడ డిసిసి ప్రధాన కార్యదర్శి కె. నాగునాయక్, మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు జి. మాధవి, టూ టౌన్ అధ్యక్షులు కె.ఇంద్రకుమార్, ఎండి.హమీదుద్దీన్ మొయిజ్ మాట్లాడారు.

## పొంగులేటి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**సమీక్షా సమావేశానికి పూర్తి సమాచారంతో అధికారులు హాజరు కావాలి**



జగిత్యాల, అక్షిత బ్యూరో: రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జగిత్యాల జిల్లా పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఆగస్టు 21న జగిత్యాల జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, గురువారం పరిశీలించారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. పర్యటనలోని ప్రతి కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసి, శాఖల మధ్య సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.

**శంకుస్థాపన కార్యక్రమాలకు పకడ్బందీ ఏర్పాట్లు**

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధ్యాహ్నం 12 గంటలకు ధరూర్ క్యాంప్‌కు చేరుకుని నూతనంగా మంజూరైన జగిత్యాల, మెట్‌పల్లి రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, భీమారం, ఎండపల్లి తహసీల్దార్ కార్యాలయాలు, మాల్యాల, మెట్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవనాలకు శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో ఏర్పాట్లను పరిశీలించారు.

# ఆరుతడి సాగు మేలు

**మసీదు గూడెం గ్రామ రైతులకు అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్...**

**భవిష్యత్తులో నీటి లభ్యతపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి**

**యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



చౌటుప్పల్ /అక్షిత న్యూస్ : ఎల్‌నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.గురువారం చౌటుప్పల్ మండలం, మశీదుగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ.... ఎల్‌నినో వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులకు తక్కువ నీటి అవసరం ఉన్న ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం వర్షపాతం చాలా తక్కువగా నమోదైందన్నారు. మూసీ నది ప్రాంతంలో ఎల్‌నినో ప్రభావం కొంత మేర తక్కువగా ఉన్నప్పటికీ, భవిష్యత్‌లో నీటి లభ్యతపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగిస్తూ, నీటి అవసరం తక్కువగా ఉన్న ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు తెలియజేసారు.

రైతులు సంప్రదాయ పంటలపైనే ఆధారపడకుండా ఆయిల్ పామ్, కూరగాయలు, పూల తోటలు వంటి పంటలపై దృష్టి సారించి, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా లాభదాయకమైన పంటలను వేసుకోవాలన్నారు.

వర్షాలు తక్కువగా కురవడం వల్ల రానున్న రోజుల్లో తాగునీటికి కూడా కొరత ఏర్పడే అవకాశం ఉందని కలెక్టర్ సూచించారు. అలాంటి పరిస్థితుల్లో సాగునీరు అందుబాటులో లేకపోతే అధిక నీటి అవసరం ఉన్న వరి వంటి పంటలను సాగు చేసి రైతులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. అందువల్ల రైతులు వరి పంటపైనే ఆధారపడకుండా నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులు, దృష్టిలో ఉంచుకుని పంటల వేయాలన్నారు. అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పి.వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ... రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకుని తమ భూములకు అనుకూలమైన పంటలను ఎంపిక చేసుకోవాలని కోరారు.జిల్లా ఉద్యాన శాఖ అధికారి, హేమలత మాట్లాడుతూ.. ఆయిల్‌పామ్ పంట సాగు కూరగాయలు, సాగు చేసుకోవాలని వాటి సబ్సిడీ పథకాలను వివరించారు. ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులు కూసుకుంట్ల రామ్ రెడ్డి, యాస రామ కృష్ణ రెడ్డి మాట్లాడుతూ.. వరికి బదులుగా ఆయిల్ పామ్ సాగుచేయాలని అధిక లాభాలు పొందాలని కోరారు.రైతు జక్కిడి కొండల్ రెడ్డి మాట్లాడుతూ బయోగ్యాస్ ప్లాంట్ ను పెద్దకొండూరు గ్రామంలో ఏర్పాటు అవుతున సందర్భంలో రైతులు వరికి బదులుగా బయోగ్యాస్ ప్లాంట్ కీ అవసరమైన నేపియర్ గడ్డిసాగు చేసి అధిక లాభాలు పొందవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ శేఖర్ రెడ్డి గారు, డి ఎల్ పి ఓ అధికారి డి. ప్రతాప్ నాయక్ గారు , జడ్పీ డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్, చౌటుప్పల్ మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు , హార్టికల్చర్ అధికారి , మసీదుగూడెం సర్పంచ్ మర్రి వంశీధర్ రెడ్డి, ఇతర మండల స్థాయి, గ్రామ స్థాయి అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారి, పంచాయతీ కార్యదర్శి, రైతులు,మసీదుగూడెము రైతులు పాల్గొన్నారు.

# సింహపురి సమస్యల తోరణం




మొదటి పేజీ తరువాయి...

అందజేశారు, అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ,అభివృద్ధికి నోచుకోని బౌరంపేట్ సింహపురి కాలనీ డీ బ్లాక్ లో మౌలిక వసతులు లేక ఆవేదన వ్యక్తం చెందుతున్నారు,వర్షాకాలం ఉండడం తో దోమల బెడద విపరీతంగా,విజృంభిస్తున్నాయని, ఎండమాలజీ, అధికారులకు మొరపెట్టుకున్న సమస్య లు పరిష్కారం అవడం లేదని ఇటీవలే పలుమార్లు కుక్క కాటుకు బలైన సంఘటనలు ఎన్నో ఉన్నాయని అదేవిధంగా డ్రైనేజ్ సమస్య తీవ్రంగా ఉందని రోడ్లపై డ్రైనేజీ పొంగిపొర్లడం తో దుర్వాసనలు వెదజల్లుతు న్నాయని, అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని, సింహపురిలో చాలావరకు పార్కులు కబ్జాలకు గురవుతున్నాయని సమగ్ర విచారణ జరిపి కబ్జాల నుండి వాటిని కాపాడి కాలనీ ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలని పార్కులను అభివృద్ధి పరచాలని వీధి దీపాలు లేక కాలనీలో చిమ్మ చీకట్లో బయటికి వెళ్లాలంటే భయంతో వెళ్ళవలసి వస్తుంది సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలని కోరారు,అనంతరం ఎమ్మెల్సీ త్వరలోనే మీ కాలనీ సమస్యలపై పర్యటన చేస్తానని ఆమె ఇచ్చినట్లు తెలిపారు, కాలనీవాసులకు మద్దతుగా. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మిద్దెల బాల్రెడ్డి నాచారం మురళి యాదవ్ విష్ణువర్ధన్ రెడ్డి,ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చంద్రశేఖర్ ఉప అధ్యక్షులు వేముల శ్రీనివాస్ జనరల్ సెక్రెటరీ రమణ,జాయింట్ సెక్రెటరీ రవీంద్ర రెడ్డి ట్రెజరర్ దత్తాత్రేయ,అంజన్ కుమార్ యాదవ్,సతీష్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వర్షపు నీటిని ఒడిసిపట్టి

మొదటి పేజీ తరువాయి...



జిల్లాలో వాటి నిర్మాణాన్ని విస్తృతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం పానగల్ మండలం గోప్లాపూర్ గ్రామంలో వివిధ రంజి వీబీజీ రామ్ జీ (గ్రామీణ ఉపాధి పథకం) కింద చేపడుతున్న ఫారం పాండ్ నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఫారం పాండ్ నిర్మాణం చేయించుకుంటున్న రైతు పల్లవితో కలెక్టర్ మాట్లాడి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తనకున్న రెండు ఎకరాల భూమిలో రెండు గుంటల విస్తీర్ణంలో ఫారం పాండ్ నిర్మిస్తున్నట్లు రైతు తెలిపారు. ఫారం పాండ్ ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు భూగర్భ జలాల పెంపు, బోర్ల రీచార్జ్‌కు, వ్యవసాయ అవసరాలకు నీటిని వినియోగించుకునే అవకాశం ఉంటుందని రైతు పల్లవి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫారం పాండ్ నిర్మాణంపై ఆసక్తి ఉన్న రైతులను గుర్తించి మరిన్ని పాండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల సభ్యులతో సమావేశాలు నిర్వహించి ఫారం పాండ్ల నిర్మాణం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాకు నిర్దేశించిన ఫారం పాండ్ల నిర్మాణ లక్ష్యాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితుల్లో నీటి లభ్యత తక్కువగా ఉన్నందున రైతులు వరి సాగుకు దూరంగా ఉండి వేరుశెనగ, పెసర, కంది వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా నీటి కొరతతో ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించడంతో పాటు రైతుల ఆదాయాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.

**ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శన**

అనంతరం కలెక్టర్ గోప్లాపూర్ లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని వంటగదిని పరిశీలించి విద్యార్థులకు భోజనం గ్యాస్ స్టవ్‌పై వండుతున్నారా లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యత, వంటగది పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశు భ్రమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని, వంటగది పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను, సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. జడ్పీ సీఈఓ యాదయ్య, డిప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్, తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామ సర్పంచ్, ఇతర అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# పట్టణ, బస్తీ దవాఖానాలను ఆకస్మిక తనిఖీ

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**



నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి: నాగర్‌కర్నూల్ పట్టణ పరిధిలోని 18వ వార్డు శ్రీనగర్ కాలనీ, 3వ వార్డు దేశిటిక్యాలలో నిర్వహిస్తున్న పట్టణ, బస్తీ దవాఖానాలను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా బస్తీ దవాఖానాల్లో కొనసాగు తున్న వైద్య సేవలను కలెక్టర్ పరిశీలించారు. వైద్య సిబ్బంది హాజరు, దవాఖానాల నిర్వహణ, రోగులకు అందిస్తున్న చికిత్స, మందుల లభ్యత తదితర అంశాలపై సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రతిరోజూ ఎంతమంది రోగులు దవాఖానాలకు వస్తున్నారు, స్థానిక ప్రజలు బస్తీ దవాఖానాల సేవలను ఎంత మేరకు వినియోగించుకుంటున్నారు, రోగులకు అవసరమైన వైద్య పరీక్షలు, మందులు అందుతున్నాయా అనే విషయాలపై ఆరా తీశారు.




దవాఖానకు వచ్చిన రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్తీ దవాఖానాల్లో అందుతున్న వైద్య సేవలు, వైద్యుల అందుబాటు, ఇస్తున్న మందులపై రోగుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. వైద్యం అందించడంలో ఎదురవుతున్న ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అనే విషయాలను కూడా అడిగి తెలుసుకున్నారు.

ప్రజలకు సమీపంలోనే మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాలను సక్రమంగా నిర్వహించాలని, దవాఖానకు వచ్చే ప్రతి రోగికి సకాలంలో వైద్యం అందేలా వైద్య సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు మరింత చేరువయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

వైద్య సిబ్బంది సమయానికి అందుబాటులో ఉండటంతో పాటు రోగులకు అవసరమైన ఆరోగ్య సలహాలు, సూచనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ప్రజల ఆరోగ్య సమస్యలను ఓపికగా విని, వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స అందించాలని సూచించారు.

బస్తీ దవాఖానాల ద్వారా స్థానిక ప్రజలకు ప్రాథమిక వైద్యం, అవసరమైన మందులు సులభంగా అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, దవాఖానాల నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా సిబ్బంది కృషి చేయాలని స్పష్టం చేశారు.

# సిరిసిల్లలో పాలిటెక్నిక్ విద్యార్థుల ధర్నా

**జీవో నంబర్ 97ను రద్దు చేయాలని**

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన**

రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో: రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట పాలిటెక్నిక్ విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ధర్నాకు మల్లారం ప్రశాంత్ నాయకత్వం వహించారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇబ్బందులు కలిగించే జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా విద్యార్థులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. జీవో 97 వల్ల విద్యార్థుల విద్యాభ్యాసానికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి జీవోను రద్దు చేయాలని కోరారు.





కలెక్టరేట్ కార్యాలయం వద్దకు పెద్ద సంఖ్యలో విద్యార్థులు చేరుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. విద్యార్థులను పోలీసులు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది.

విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, జీవో నంబర్ 97ను రద్దు చేసి పాలిటెక్నిక్ విద్యార్థులకు న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటాన్ని కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

# రమావత్ సుకిని మృతి బాధాకరం

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు**

**కేతావత్ భీల్యా నాయక్**



పెద్ద అడిశర్లపల్లి, అక్షిత ప్రతినిధి : పెద్ద అడిశర్లపల్లి మండలం లోని పడమటి తండా గ్రామానికి చెందిన మాజీ వార్డ్ సభ్యురాలు రమావత్ సుకిని మృతి చెందడం బాధాకరమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ అన్నారు. గురువారం సుకిని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సుకిని ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సుకిని కుమారుడు రమావత్ బోడియాకి 10,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

ఆయన వెంట స్థానిక సర్పంచ్ రమావత్ కిషన్ నాయక్, బోడియా నాయక్, దీప్లా నాయక్, రమావత్ లోక, యండి ఇలియాస్ పటేల్ , మోతీలాల్ నాయక్, రమేష్ నాయక్, శ్రీను , కిష్టు, రవి, నేనావత్ నాగార్జున నాయక్ తదితరులు ఉన్నారు.

## ఫ్లై ఓవర్‌పై మూర్ఛతో ఇబ్బందిపడ్డ వ్యక్తికి సీఐ శ్రీనివాసులు సాయం



గద్వాల అక్షిత న్యూస్: గద్వాల పట్టణంలోని ఫ్లైఓవర్ పై బైక్‌పై ప్రయాణిస్తున్న ఓ వ్యక్తికి అనుకోకుండా మూర్ఛ రావడంతో స్థానికులు అతడిని రోడ్డుపై సురక్షితంగా కూర్చోబెట్టారు. అదే మార్గంలో వెళ్తున్న సీఐ శ్రీనివాసులు పరిస్థితిని గమనించి వెంటనే స్పందించారు. వ్యక్తి చేతిలోని తాళాలను స్వయంగా తీసుకుని భద్రపరిచిన సీఐ.అతడు కోలుకుని లేచిన అనంతరం జాగ్రత్తగా వెళ్లాలని సూచించి అక్కడి నుంచి పంపించారు. ఈ సమయంలో సీనియర్ జర్నలిస్టులు మన్నాపురం రాముడు తదితరులు అక్కడే ఉన్నారు. ఆపద సమయంలో స్పందించి సహాయం చేసిన సీఐ శ్రీనివాసులును పలువురు ప్రశంసించి అభినందించారు.

## కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారిపై బస్టాండ్ లేక విద్యార్థులు,ప్రజల అవస్థలు



చిలుకూరు ఆగస్టు20(అక్షిత న్యూస్): కోదాడ--జడ్చర్ల జాతీయ రహదారిపై ఉన్న చిలుకూరు మండల కేంద్రంలో సరైన బస్టాండ్ సౌకర్యం లేక విద్యార్థులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివిధ గ్రామాల నుంచి పాఠశాలలు, కళాశాలలకు వచ్చే విద్యార్థులు బస్సుల కోసం రోడ్డుపక్కనే వేచి ఉండాల్సి వస్తోంది. ఎండ, వర్షం సమయంలో ప్రయాణికుల అవస్థలు మరింత పెరుగుతున్నాయి. వృద్ధులు, మహిళలు, చిన్నారులు సైతం బస్సుల కోసం రహదారి పక్కనే నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. బస్సులు రోడ్డుపైనే ఆగడంతో ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాల భయం కూడా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్అండ్‌బీ అధికారులు, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి స్పందించి కోదాడ--జడ్చర్ల జాతీయ రహదారిపై నిత్యం రద్దీగా ఉండే చిలుకూరు మండల కేంద్రంలో ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ నిర్మాణానికి ఆర్అండ్‌బీ అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత అధికారులతో మాట్లాడి బస్టాండ్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఇప్పటికైనా ఎమ్మెల్యే, ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి బస్టాండ్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని, అప్పటివరకు ప్రయాణికుల కోసం తాత్కాలిక షెడ్డు, తాగునీరు, ఇతర కనీస సౌకర్యాలు కల్పించాలని విద్యార్థులు, ప్రజలు కోరుతున్నారు.

## కొత్తకోటలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



వనపర్తి అక్షిత ప్రతినిధి : వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట మున్సిపల్ చైర్పర్సన్ అరుణ శ్రీనివాసులు, వైస్ చైర్మన్ పల్లవి కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి ప్రశాంత్, మాజీ జెడ్పిటిసి బాబు, మండల అధ్యక్షులు బీచుపల్లి యాదవ్, పట్టణ అధ్యక్షులు పెంటన్న యాదవ్, సీనియర్ నాయకులు కౌన్సిలర్ ఎన్ జె బోయిజ్, సీనియర్ నాయకులు సలీమ్ ఖాన్, మున్సిపల్ కౌన్సిలర్స్ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్స్ వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ నాయకులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ యువ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ వార్డ్ నెంబర్స్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
శుక్రవారం | 21| ఆగస్టు| 2026

## గుద్దటి ఈశ్వరమ్మ కుటుంబానికి 10 వేలు ఆర్థిక సహాయం



**నాగర్ కర్నూల్ ,అక్షిత ప్రతినిధి:** అచ్చంపేట నియోజకవర్గంలోని లింగాల మండలం రాంపూర్ గ్రామ ఐక్య సంఘం చంద్రిక మహిళా సంఘం లో గుద్దటి ఈశ్వరమ్మ గత పది రోజుల క్రితం మరణించడం జరిగింది. ఇట్టి విషయమై గ్రామ సంఘంలో ఉన్న అన్ని సంఘాల వారు తమ వంతు ఆర్థిక సహాయం ఒక సంఘానికి 1000 చొప్పున9 సంఘాలు 9000 వివో ఏ 1000 మొత్తం రూపాయలు 10,000 జమ చేసి వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ,ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు చుక్క బోట్ల మల్లమ్మ కోశాధికారి గోకం తిరుపతమ్మ వివో ఏ వెంకటయ్య గ్రామ ఉపసర్పంచ్ గుద్దటి కృష్ణయ్య మరియు మహిళా సంఘాల సభ్యులు హాజరు కావడం జరిగింది.

## మురికి కాలువల శుభ్రత పనులు ప్రారంభం

### సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ బుడ్డయ్య



**నాగర్ కర్నూల్ ,అక్షిత ప్రతినిధి:** లింగాల మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోసర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ బుడ్డయ్య ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని మురికి కాలువల శు భ్రత పనులు కొనసాగుతున్నాయి. ప్రత్యేకంగా అదనపు కూలీలను ఏర్పాటు చేసి మురికి కాలువల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగిస్తూ పారిశుద్ధ్య పనులను వేగంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా నోముల చిరంజీవి మాదిగ ఏకగ్రీవ ఎన్నిక

### రెండోసారి బాధ్యతలు చేపట్టిన చిరంజీవి



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** ఎమ్మార్పీఎస్ రామన్నపేట మండల అధ్యక్షుడిగా నోముల చిరంజీవి మాదిగ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రామన్నపేట మండల కేంద్రంలోని ఎన్వీఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ మండల కమిటీ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నోముల చిరంజీవి మాదిగను మరోసారి మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో నాయకులు, కార్యకర్తలు ఆయనకు అభినందనలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ ఆశయ సాధన కోసం, మాదిగల హక్కులు, ఆత్మగౌరవం కోసం నిరంతరం కృషి చేస్తానని చిరంజీవి తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కమిటీని బలోపేతం చేసి ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎంఎస్పీ ప్రతినిధులు, యువసేన నాయకులు, వివిధ గ్రామాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీ-8 కెనాల్ పరిధిలో పర్యటించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

### ప్రతి నీటి బొట్టునూ ఒడిసిపట్టాలి నీటిని వృథా చేయొద్దు



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** కొల్లాపూర్, ఆగస్టు 20 కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన డీ-8 కెనాల్ పరిధిలోని కాల్వలను మంత్రి జూపల్లి కృష్ణారావు బైక్‌పై తిరుగుతూ స్వయంగా పరిశీలించారు. తూడుకుర్తి దగ్గర ప్రధాన కాల్వ నుండి సాకర్‌పల్లి, ఏదుట్ల, గోపాలపేట, రేమద్దుల, సింగాయిపల్లి, తురకపల్లి, గోపులపురం



కాల్వలను పరిశీలించి నీటి ప్రవాహం, కాల్వల పరిస్థితిని పర్యవేక్షించారు. కాల్వలు, డిస్ట్రిబ్యూటరీలకు విడుదల చేస్తున్న నీరు, ఆయకట్టు పరిస్థితిపై సాగునీటిపారుదల శాఖ అధికారులను మంత్రి ఆరా తీశారు. ఆయకట్టు చివరి భూముల వరకు సాగునీరు చేరుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. మంత్రి కీలక సూచనలు: ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ప్రతి నీటి బొట్టునూ ఒడిసిపట్టుకోవాలి నీటిని ఏమాత్రం వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలి

అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగిస్తూ అధిక విస్తీర్ణంలో పంటలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలి

కాల్వలు, డిస్ట్రిబ్యూటరీలపై సాగునీటిపారుదల శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి ఆయకట్టు చివరి భూములకు సైతం సక్రమంగా నీరు అందేలా చూడాలి ఈ పర్యటనలో వనపర్తి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్, కోడేరు మాజీ ఎంపీపీ రామ్మోహన్ రావు, సాగునీటిపారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజుల సంక్షేమమే ధ్యేయం: నూతన అధ్యక్షుడు చింతకాయల సుధాకర్

### ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం..



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం, తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురం గ్రామంలో ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలోని ముదిరాజ్ సంఘ భవనంలో నిర్వహించిన ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక ప్రక్రియ అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో, అందరి సమక్షంలో జరిగింది. సంఘం కుల సర్పంచ్ అధ్యక్షులు గా చింతకాయల సుధాకర్, ఉప సర్పంచ్ ఉపాధ్యక్షులు గా కలవల వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా తిరుమణి నరేష్‌లను సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు కమిటీ బలాన్ని పెంచేందుకు మరో ఆరుగురిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మొత్తం తొమ్మిది మందితో కూడిన ఈ నూతన కమిటీ సభ్యులకు ముదిరాజ్ సంఘ పెద్దలు, యువకులు మరియు గ్రామస్థులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన కమిటీ రాకతో ముదిరాజ్ సామాజికవర్గం మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘ నూతన అధ్యక్షుడు చింతకాయల సుధాకర్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన సంఘ సభ్యులకు, పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంఘాన్ని అందరి సహకారంతో, సమన్వయంతో ముందుండి నడిపిస్తానని భరోసా ఇచ్చారు. ముదిరాజుల సంక్షేమమే ధ్యేయంగా తన ఆధ్వర్యంలో కమిటీ పనిచేస్తుందని, కుల బాంధవుల అభివృద్ధికి, హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. సమాజంలో ముదిరాజులు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు తన వంతు శ్రమ పడతానని, సంఘంలో ఎలాంటి సమస్యలు ఉన్నా అందరం కలిసికట్టుగా పరిష్కరించుకుందామని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నూతన కమిటీ సభ్యులు, వార్డు ప్రతినిధులు పెద్ద సంఖ్యలో కుల బంధువులు పాల్గొన్నారు.

## పాఠశాల స్థాయి నుంచి నాయకత్వ లక్షణాలు అవసరం




**వరంగల్, అక్షిత బ్యూరో:** పాఠశాల స్థాయి నుంచి నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని మాజీ కార్పొరేటర్లు బసవరాజు కుమారస్వామి, కావటి కవిత అన్నారు. దేశాయిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచి నాయకత్వ లక్షణాలు కలిగి ఉండేందుకు ప్రజాస్వామ్యంలో ప్రజలచే ఎన్నుకోబడుతున్న ప్రభుత్వాలను ఎన్నుకో వలసిన విధానం ప్రజాస్వామ్యంలో ఓటుకు విన్న విలువ విద్యార్థులకు తెలిపి సమాజంలో ప్రజాస్వామ్యంపై ప్రజాస్వామ్యం విలువపై అవగాహన కల్పించి ఓటు ద్వారా ప్రజా నాయకులను ఎన్నుకున్నట్లు పాఠశాలలో కూడా విద్యార్థి నాయకులను ఎందుకు నందుకు అవగాహన కల్పించి పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ విద్యార్థి దశమించే ఈ రకమైన లక్షణాలు నేర్పించడం ఎంతో ఉపయోగమని విద్యార్థులు ఎదురవుతున్న సమస్యలు విద్యార్థి నాయకుల ద్వారా ఉపాధ్యాయులకు తెలపడం ద్వారా సమస్యను నివృత్తి చేసుకునేందుకు ఎక్కువగా అవకాశం ఉంటుందని అన్నారు.

మధ్యాహ్న భోజన పథకం పాఠశాల పరిసరాలు పరిశుభ్రత మౌలిక వసతులు మంచినీటి సౌకర్యం పాఠ్యాంశాల బోధన ఉపాధ్యాయులకు విద్యార్థులకు మధ్యల సమన్వయకర్తలుగా విద్యార్థి నాయకులు వివరిస్తారని ఈ సందర్భంగా మంచి లక్షణాలు గల వారిని ఎన్నుకునేందుకు పాఠశాల స్థాయి నుంచే ఈ రకమైన కార్యక్రమం నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు.

ఈ కార్యక్రమంలో సామాజికవేత్త డాక్టర్ పాలడుగుల సురేందర్,ప్రధానోపాధ్యాయులు జీవన్ కుమార్, సరిత , లావణ్య, శైలజ, ప్రభాకర్, రఘు, హేమంత్ , ఇమాన్యుల్ , మూర్తి , ఫిజికల్ డైరెక్టర్ నిశాంత్, వేణు,స్వరూప, శివ కృష్ణ పాల్గొని ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించి విద్యార్థి నాయకులుగా ఎన్నికైన వారిని అభినందించి తమను ఎన్నుకున్న విద్యార్థులకు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేయాలన్నారు.

## వరికి ప్రత్యామ్నాయంగా
# లాభదాయక పంటలు

**బిందు సేద్యం, ఫెర్టిగేషన్‌తో కూరగాయలు,**

**ఆయిల్‌పామ్‌తో అధిక ఆదాయం,**

**రైతులను అభినందించిన వ్యవసాయ శాఖ**

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**





నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి: తాడూరు, బిజినేపల్లి మండలాల్లో ప్రత్యామ్నాయ పంటల సాగును పరిశీలించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కే. సురేంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, ప్రస్తుత ఎల్ నినో పరిస్థితులలో పంట మార్పిడి లో భాగంగా , వరి మొక్కజొన్న వంటి సాంప్రదాయ పంటల నుండి లాభదాయకమైన కూరగాయలు పామాయిల్ తోటలు పప్పు దినుసులు సాగు చేస్తున్న రైతుల పొలాలను పరిశీలించారు. సంప్రదాయ వరి, మొక్కజొన్న పంటల సాగుకు ప్రత్యామ్నాయంగా లాభదాయకమైన పంటలను సాగు చేస్తూ ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయాన్ని సాధిస్తున్న రైతుల పొలాలను రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కే. సురేంద్ర మోహన్, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ పరిశీలించారు.

రైతులను అభినందించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,...... నాగర్‌కర్నూల్ జిల్లాలో రైతులు బిందు సేద్యం, ఫెర్టిగేషన్ వంటి ఆధునిక సాగు పద్ధతులను అవలంబిస్తూ లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటలను సాగు చేస్తున్న తీరును రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కే. సురేంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అభినందించారు. రైతులు అనుసరిస్తున్న ఆధునిక యాజమాన్య పద్ధతులు, సాధిస్తున్న దిగుబడులు, పొందుతున్న ఆదాయంపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్ , రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో వీడియో కాల్ ద్వారా రైతులను నేరుగా మాట్లాడించారు. బిజినేపల్లి, తాడూరు మండలాలకు చెందిన రైతులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నేరుగా మాట్లాడి, వారు చేపడుతున్న ప్రత్యామ్నాయ పంటల సాగు విధానాలు, బిందు సేద్యం వినియోగం, పంటల దిగుబడి, ఆదాయ వివరాలను అడిగి తెలుసుకున్నారు.

వరి, మొక్కజొన్న వంటి సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా కూరగాయలు, ఆయిల్‌పామ్ వంటి లాభదాయక పంటలను ఎంచుకుని, ఆధునిక సాగు పద్ధతులను పాటిస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్న రైతులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధించేలా బిందు సేద్యాన్ని విస్తృతంగా వినియోగించుకోవాలని, రైతులు తమ భూమి, నీటి వనరులు, మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా లాభదాయకమైన పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.

రైతులు తమ అనుభవాలను మంత్రితో పంచుకున్నారు. బిందు సేద్యం, ఫెర్టిగేషన్, ప్లాస్టిక్ మల్చింగ్, అంతర పంటల సాగు, సేంద్రియ ఎరువుల వినియోగం వంటి పద్ధతుల ద్వారా సాధిస్తున్న ప్రయోజనాలను వివరించారు. రైతులు స్వయంగా అవలంబిస్తున్న ఈ విధానాలు ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తెలిపారు.

జిల్లాలో రైతులు చేపడుతున్న ప్రత్యామ్నాయ, లాభదాయక పంటల సాగును రాష్ట్ర స్థాయిలో వ్యవసాయ శాఖ మంత్రి స్వయంగా గుర్తించి అభినందించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల సమక్షంలో మంత్రితో నేరుగా మాట్లాడే అవకాశం లభించడం తమకు మరింత ప్రోత్సాహాన్ని అందించిందని రైతులు తెలిపారు.

నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని బిజినేపల్లి, తాడూరు మండలాల్లో పర్యటించిన వారు రైతులు చేపడుతున్న ప్రత్యామ్నాయ పంటల సాగు విధానాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముఖ్యంగా బిందు సేద్యం, ఫెర్టిగేషన్, ప్లాస్టిక్ మల్చింగ్, స్టేకింగ్, ట్రెలిసింగ్, అంతర పంటల సాగు, సేంద్రియ ఎరువుల వినియోగం వంటి పద్ధతులను రైతులు ఏ విధంగా అమలు చేస్తున్నారో అనే విషయాన్ని రైతుల పంట పొలాలను సందర్శించి తెలుసుకున్నారు.

పంట సాగుకు అయ్యే పెట్టుబడి, నీటి వినియోగం, ఎరువుల వినియోగ విధానం, కూలీల అవసరం, పంట దిగుబడి, మార్కెట్ పరిస్థితులు, రైతుకు లభిస్తున్న ఆదాయం వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

రైతులు తమకు అనుకూలంగా ఉన్న పంటలను ఎంపిక చేసుకుని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా సాగు ఖర్చులను నియంత్రించడంతో పాటు ఉత్పాదకతను పెంచుకోవచ్చని సూచించారు.

వెంకటాపూర్‌లో మాధవరెడ్డి కూరగాయల సాగు, చెర్ల ఇటిక్యాలలో రాజేందర్‌రెడ్డి ఆయిల్‌పామ్ సాగు, జమిస్తాపూర్‌లో మన్నెపు రెడ్డి చేపట్టిన 25 ఎకరాల ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతులను రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ జిల్లా కలెక్టర్ శాలువాతో సత్కరించి సన్మానించారు.

వారి వెంట జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, హార్టికల్చర్ అధికారి వెంకటేశం, డివిజన్ అగ్రికల్చర్ అధికారి జగన్, వ్యవసాయ అధికారులు, రైతులు, తదితరులు ఉన్నారు

## తాండూరులో ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు



తాండూరు, అక్షిత ప్రతినిధి: తాండూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బాతుల నాగరాజు ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి, భారతరత్న రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని వార్డు నంబర్ 8 ఇందిరమ్మ, రాజీవ్ కాలనీలో ఏర్పాటు చేసిన రాజీవ్‌గాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజా బాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు బాతుల నాగరాజు, మున్సిపల్ చైర్ పర్సన్ నీరజా బాల్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశాన్ని ఆధునికత వైపు నడిపించడంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ కీలక పాత్ర పోషించారని, అన్నారు. సాంకేతిక రంగం, విద్య, సమాచార వ్యవస్థల అభివృద్ధికి ఆయన చేసిన కృషి దేశ ప్రగతికి దోహద పడిందని, పేర్కొన్నారు.

అలాగే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు దేశ వ్యాప్తంగా పర్యటిస్తూ.. రైతులు, యువత, మహిళలు, కార్మికులు, అణగారిన వర్గాల సమస్యలను ప్రజా వేదిక లపై ప్రస్తావిస్తున్నారని, తెలిపారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం, సమానత్వం కోసం రాహుల్ గాంధీ చేస్తున్న కృషి రాజ కీయంగా ఎంతో ప్రాధాన్యత కలిగిందని, అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మృతి.. ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు

జగిత్యాల అక్షితబ్యూరో: జగిత్యాల జిల్లా మల్యాలలోని వడ్డెర కాలనీలో ఇద్దరు విద్యార్థులు కొత్తకుంటలో పడి మృతి చెందిన ఘటనపై చర్యలు తీసుకున్నారు. పాఠశాల సమీపంలోని కుంటలో విద్యార్థులు మృతి చెందిన ఘటనపై విచారణ కమిటీ నివేదిక ఆధారంగా ఉపాధ్యాయుడు విఠల్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంఈఓ జయసింహారావు తెలిపారు. పాఠశాల పరిసరాల్లో విద్యార్థుల భద్రతపై నిర్లక్ష్యం కారణంగానే చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

## బిజెపి దళిత మోర్చా కార్యవర్గ సభ్యుడిగా చిరుమర్తి రవి



నార్కట్‌పల్లి, అక్షిత న్యూస్: మండలంలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన చిరుమర్తి రవిని జిల్లా బిజెపి దళిత మోర్చా కార్యవర్గ సభ్యుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా పార్టీ అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చిరుమర్తి రవి తెలిపారు. జిల్లాలోని దళితుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా ప్రజలకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తానని తెలిపారు. నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# సెప్టెంబర్ 9న చలో వరంగల్‌ను విజయవంతం చేయాలి

**అసమానతలు లేని సమాజ నిర్మాణమే ఎమ్మార్పీఎస్ లక్ష్యం**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్‌చార్జి బిర్రు మహేందర్ మాదిగ**

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా నోముల చిరంజీవి ఏకగ్రీవంగా ఎన్నిక**



రామన్నపేట అక్షిత ప్రతినిధి: సెప్టెంబర్ 9న వరంగల్ వేదికగా నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్--ఎంఎస్‌పీ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్‌చార్జి బిర్రు మహేందర్ మాదిగ పిలుపునిచ్చారు. గురువారం రామన్నపేట మండల కేంద్రంలోని ఎన్‌వీఆర్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మార్పీఎస్--ఎంఎస్‌పీ రామన్నపేట మండల కమిటీ సమావేశం నిర్వహించారు. మండల ఇన్‌చార్జి నల్ల స్వామి మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా బిర్రు మహేందర్ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు సెప్టెంబర్ 9న వరంగల్‌లో నిర్వహించనున్న జాతీయ మహాసభకు రామన్నపేట మండలం నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ ఫలాలు అర్హులైన వారికి అందేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మాదిగ జాతి హక్కులు, ఆత్మగౌరవం కోసం మందకృష్ణ మాదిగ 33 ఏళ్లుగా నిరంతరం పోరాడుతున్నారని పేర్కొన్నారు. అసమానతలు లేని సమాజ నిర్మాణమే ఎమ్మార్పీఎస్ లక్ష్యమని, మాదిగలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన సూచించారు. అనంతరం నూతన మండల కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. మండలంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు.

**నూతన మండల కమిటీ ఎన్నిక**

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా నోముల చిరంజీవి మాదిగ, అధికార ప్రతినిధిగా మేడి కృష్ణ మాదిగ, ఉపాధ్యక్షుడిగా బందెల నరసింహులు మాదిగ, ప్రధాన కార్యదర్శిగా కక్కిరేణి రవీందర్ మాదిగ, కార్యదర్శులుగా కొండగడప చింటూ మాదిగ, బందెల వెంకన్న మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎంఎస్‌పీ మండల అధ్యక్షుడిగా బొడ్డు శంకరయ్య మాదిగ, అధికార ప్రతినిధిగా వంగాల మారయ్య మాదిగ, ప్రధాన కార్యదర్శిగా మంటి మల్లేష్ మాదిగ, యువసేన మండల అధ్యక్షుడిగా మేడి నవీన్ మాదిగలను ఎంపిక చేశారు. జిల్లా కమిటీకి దండోరా మల్లేష్ మాదిగ, నల్ల స్వామి మాదిగలను, ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీకి నోముల విష్ణు మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ అధ్యక్షుడు, భువనగిరి నియోజకవర్గ నాయకుడు దుబ్బ రామకృష్ణ మాదిగ, దళిత మోర్చా రాష్ట్ర నాయకుడు నకిరకంటి మొగులయ్య మాదిగ, ఉద్యోగుల రాష్ట్ర నాయకుడు బొడ్డు సురేందర్ మాదిగ, ఉత్తటూరు సర్పంచ్ కోళ్ల రామకృష్ణ, దుబ్బాక మాజీ సర్పంచ్ గట్టు యాదయ్య మాదిగ, మంద చంద్రయ్య మాదిగ, నోముల ప్రవీణ్ మాదిగ, నోముల కృష్ణ మాదిగతో పాటు ఆయా గ్రామాల ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక


## కార్మికులకు అండా ఏఐటీయూసీ జెండా...

**నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి**

**ఎండీ ఇమ్రాన్**



**వలిగొండ/ అక్షిత న్యూస్:** కార్మికులకు అండగా ఏఐటీయూసీ నిరంతరం పోరాడుతుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. గురువారం రోజున వలిగొండ మండల కేంద్రంలోని దేవి శ్రీ గార్డెన్స్‌లో ఏఐటీయూసీ మండల 3వ మహాసభ చొప్పరి వెంకటేశం అధ్యక్షతన జరిగింది. ఇట్టి మహాసభకు ఇమ్రాన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను బలహీనపరిచే విధంగా ఉన్నాయని విమర్శించారు. కార్మికులు ఎన్నో దశాబ్దాల పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను హరించే ఈ నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, పని ప్రదేశాల్లో రక్షణ, ఈఎస్ఐ, పీఎఫ్, పెన్షన్ వంటి సామాజిక భద్రతా సౌకర్యాలను పటిష్టంగా అమలు చేయాలని కోరారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాలను రద్దు చేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని, అందరికి ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, భవన నిర్మాణ కార్మికులు, హమాలీలు, ఆటో కార్మికులు, పారిశ్రామిక కార్మికులు, స్కీం వర్కర్లు తదితర అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఆగస్టు 26న భువనగిరిలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో జరిగే ఏఐటీయూసీ యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభను జయప్రదం చేయాలని, జిల్లాలోని కార్మికులు, ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై జిల్లా మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్,సిపిఐ సీనియర్ నాయకులు ఎలగందుల అంజయ్య, పోలేపాక యాదయ్య , సల్వాద్రి రవీందర్, బొడిగ సుదర్శన్, సుద్దాల సాయికుమార్, ఏఐటియుసి నాయకులు కనకబోయిన ఆంజనేయులు, కందుకూరి సంజీవ,నానంచర్ల వెంకటేష్,ఐలపాక స్వామి, గడ్డల నరసింహ, బొలుగుల రామ్మూర్తి, కసరబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల పర్యటన సందర్భంగా అధికారులతో కలిసి ఏర్పాట్లు పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



**జగిత్యాల అక్షితబ్యూరో:** జగిత్యాల పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు, అర్బన్ హౌసింగ్ కాలని మౌలిక సదుపాయాలు పరిశీలన, ప్రభుత్వ కార్యక్రమాలకు 21తేదీ శుక్రవారం విచ్చేస్తున్న రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రులు మరియు ఎమ్మెల్యే లు విచ్చేస్తున్న సందర్భంగా జగిత్యాల పట్టణ అర్బన్ హౌసింగ్ కాలనిలో ఏర్పాట్లను పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, సీనియర్ నాయకులు, అధికారులు, కౌన్సిలర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# నేరగాళ్లకు చట్టం గుణపాఠం

**కరీంనగర్ పోలీస్ కోర్టు విభాగానికి ఘన విజయం**




**కరీంనగర్ అక్షిత బ్యూరో:** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరస్థులకు త్వరితగతిన న్యాయస్థానాల ద్వారా కఠిన శిక్షలు పడేలా చేయడంలో కరీంనగర్ జిల్లా పోలీస్ కోర్టు విభాగం విశేష ప్రతిభ కనబరిచింది. పకడ్బందీ దర్యాప్తు, కోర్టుల్లో తిరుగులేని సాక్ష్యాధారాల సమర్పణ ఫలితంగా జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించిన 17 ప్రధాన కేసుల్లో న్యాయస్థానాలు నిందితులకు కఠిన జైలు శిక్షలు, జరిమానాలు విధిస్తూ తీర్పు వెలువరించాయి. జిల్లా క్రైమ్ రివ్యూ సమావేశం సందర్భంగా, నిందితులకు శిక్షలు పడేలా తీవ్ర కృషి చేసిన కోర్టు డ్యూటీ ఆఫీసర్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ల ను పోలీసు కమీషనర్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు.

**కేటగిరీల వారిగా శిక్షల వివరాలు:**

కేటగిరీల వారీగా నమోదైన మొత్తం 17 కేసుల వివరాలు, వాటికి విధించబడిన గరిష్ట శిక్షల వివరాలు ఇలా ఉన్నాయి. ఈ జాబితాలో




అత్యధికంగా హత్య కేసుకు సంబంధించి 3 కేసులకు గాను యావజ్జీవ కారాగార శిక్షతో పాటు జరిమానా విధించబడింది. అలాగే, కల్పబుల్ హోమిసైడ్ కింద 4 కేసులకు 10 సంవత్సరాల వరకు కఠిన జైలు శిక్ష, గంజాయి / ఎన్డీపీఎస్ కింద 3 కేసులకు 5 సంవత్సరాల కఠిన జైలు శిక్ష మరియు రూ.10,000 వరకు జరిమానా విధించబడ్డాయి. వీటితో పాటు పోక్సో చట్టం కింద 1 కేసుకు 2 సంవత్సరాల కఠిన జైలు శిక్ష, రోడ్డు ప్రమాదాల కింద 3 కేసులకు 2 సంవత్సరాల వరకు జైలు శిక్ష, మరియు దాడులు, దొంగతనం, చీటింగ్ వంటి నేరాలకు సంబంధించి మరో 3 కేసులకు 2 సంవత్సరాల వరకు సాధారణ జైలు శిక్షలు విధించబడినట్లు ఈ వివరాలు స్పష్టం చేస్తున్నాయి. బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేందుకు, నేరగాళ్లకు శిక్ష పడేలా చేసేందుకు కోర్టు డ్యూటీ సిబ్బంది, పబ్లిక్ ప్రాసిక్యూటర్ల మధ్య సమన్వయం ఇలాగే కొనసాగుతుందని, జిల్లాలో నేరాలకు పాల్పడితే చట్టం ముందు ఎవరూ తప్పించుకోలేరని సీపీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ "జిల్లాలో నేర రహిత సమాజ స్థాపనకు, బాధితులకు సత్వర న్యాయం చేకూర్చడమే పోలీసు శాఖ ప్రథమ కర్తవ్యం. నేరస్థులకు న్యాయస్థానాల్లో కఠిన శిక్షలు పడేలా చేసినప్పుడే సమాజంలో నేరాలు తగ్గుముఖం పడతాయి. విచారణ అధికారుల పకడ్బందీ దర్యాప్తు, కోర్టు డ్యూటీ సిబ్బంది నిరంతర పర్యవేక్షణ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ల చొరవ వల్లే ఈ 17 కేసుల్లో కీలక శిక్షలు సాధ్యమయ్యాయి. ఇదే నిబద్ధతతో పనిచేస్తూ రానున్న రోజుల్లోనూ నేరస్థులకు చట్టపరంగా గుణపాఠం చెబుతాం. జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదు" అని స్పష్టం చేశారు. బాధితుల పక్షాన నిలిచి నేరస్థులకు శిక్షలు ఖరారు చేయించిన ప్రతి ఒక్క అధికారిని, సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణ

# పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**వేగవంతంగా, నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**



**నాగర్ కర్నూల్ ,అక్షిత ప్రతినిధి:** వంగూరు మండలంలోని వంగూరు, పోల్కంపల్లి గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణ పనులను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామాల్లో కొనసాగుతున్న పాఠశాల భవనాల నిర్మాణ పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించి, ఇప్పటివరకు పూర్తయిన పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల్లో పాటిస్తున్న నాణ్యతా ప్రమాణాలను పరిశీలించడంతో పాటు, పనుల పూర్తికి తీసుకుంటున్న చర్యలపై అధికారులతో చర్చించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన మ్యాప్, డిజైన్, నిర్మాణ ప్రణాళిక ప్రకారమే పనులను చేపట్టాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. నిర్మాణంలో ఉపయోగించే మెటీరియల్ నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని సూచించారు. ప్రతి నిర్మాణ దశలోనూ నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం తదుపరి పనులను చేపట్టాలని ఆదేశించారు.

అదేవిధంగా నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా వేగం పెంచాలని, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ, ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు.

విద్యార్థులకు ఆధునిక వసతులతో కూడిన మెరుగైన విద్యా వాతావరణాన్ని అందించడమే తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణం ప్రధాన ఉద్దేశమని, పాఠశాల భవనాలు ఆకర్షణీయంగా ఉండటంతో పాటు, విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా అన్ని సౌకర్యాలు సమకూరేలా నిర్మాణ పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ పాఠశాలల నిర్మాణ పనులను అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షించాలని, వేగం కంటే నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ, ఆమోదించిన ప్రణాళిక ప్రకారం పనులను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ డీఈఓ రమేష్ కుమార్, ఇ డబ్ల్యూ డి సి ఇంజనీరింగ్ అధికారులు వంగూరు తహసిల్దార్ మురళీమోహన్ తదితరులు ఉన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



## బాలికలు లక్ష్య సాధనే దిశగా ఆత్మవిశ్వాసంతో

# విద్యలో రాణించాలి

**నాగనూల్ కేజీబీవీలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**

**100 శాతం విద్యార్థినుల హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలి**

**విద్యార్థినులతో ముచ్చటించి విద్య, వసతులపై ఆరా**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**





**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని నాగనూల్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్‌కుమార్‌తో కలిసి పాఠశాలను సందర్శించిన కలెక్టర్ విద్యార్థినుల హాజరు, విద్యాబోధన, పరిశుభ్రత, తాగునీటి వసతి, స్టోర్‌రూమ్, వంటగది, భోజన నాణ్యత తదితర అంశాలను పరిశీలించారు.

పాఠశాల హాజరు రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్.... 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు మొత్తం 317 మంది విద్యార్థినులు నమోదై ఉండగా, గురువారం 229 మంది మాత్రమే హాజరైనట్లు గుర్తించారు. గైర్హాజరైన విద్యార్థినుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో 100 శాతం హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలని కేజీబీవీ ప్రత్యేక అధికారిని ఆదేశించారు. తరచూ గైర్హాజరవుతున్న విద్యార్థినులను గుర్తించి కారణాలు తెలుసుకోవాలని, అవసరమైతే తల్లిదండ్రులతో మాట్లాడి వారు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా చూడాలని సూచించారు.

ఆరోగ్య సమస్యల కారణంగా దీర్ఘకాలంగా గైర్హాజరవుతున్న విద్యార్థినులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, విద్యార్థినులు నిరంతరం పాఠశాలకు హాజరైతేనే విద్యలో మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించిన కలెక్టర్ తరగతి గదులు, విద్యార్థినులు చదువుకునే ప్రదేశాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణం విద్యార్థినుల ఆరోగ్యంతో పాటు చదువుపై కూడా సానుకూల ప్రభావం చూపుతుందని తెలిపారు.

స్టోర్‌రూమ్‌ను పరిశీలించి అక్కడ నిల్వ ఉన్న సరుకులు, నిత్యావసర వస్తువుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వస్తువులను సక్రమంగా భద్రపరచడంతో పాటు స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, సంబంధిత రికార్డులను పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు.

పాఠశాలలోని ఆర్వో ప్లాంట్‌ను పరిశీలించిన సందర్భంగా లీకేజీని గుర్తించిన కలెక్టర్ తాగునీటి విషయంలో విద్యార్థినులకు ఇబ్బందులు కలగకుండా దానిని వెంటనే సరిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్‌కుమార్‌ను ఆదేశించారు. పాఠశాలలో అవసరమైన చిన్నచిన్న మరమ్మతు పనులను కూడా ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని, మౌలిక వసతుల విషయంలో నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు.

వంటగదిని పరిశీలించిన కలెక్టర్ వంటగది పరిశుభ్రత, వంటకు ఉపయోగిస్తున్న సరుకులు, వాటి నిల్వ విధానాన్ని పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా, నిర్ణీత సమయానికి భోజనం పెడుతున్నారా అనే విషయాలను విద్యార్థినులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన, పరిశుభ్రమైన, పౌష్టికాహారంతో కూడిన భోజనం అందించాలని, వంట సమయంలో పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.

తనిఖీలో భాగంగా పదో తరగతి తరగతి గదికి వెళ్లిన కలెక్టర్ విద్యార్థినులతో ముచ్చటించారు. వారి చదువు, పాఠ్యాంశాలపై అవగాహన, ఉపాధ్యాయుల బోధన, పరీక్షలకు సిద్ధమవుతున్న తీరుపై ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు తమ చదువు, భవిష్యత్ లక్ష్యాలను కలెక్టర్‌తో పంచుకున్నారు.

ఈ సందర్భంగా పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చదవాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజూ తరగతిలో బోధించిన పాఠాలను పునశ్చరణ చేసుకోవాలని, అర్థం కాని అంశాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని తెలిపారు. పరీక్షలను భయపడకుండా ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలని సూచించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచాలని, ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకుని ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని సాధించేందుకు కష్టపడాలని విద్యార్థినులను ప్రోత్సహించారు.

ప్రతి విద్యార్థినిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థినుల సామర్థ్యానికి అనుగుణంగా అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు.

కేజీబీవీలో ఇంటర్మీడియట్ విద్యార్థినుల కోసం నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థినులకు అందుబాటులోకి తీసుకురావాలని, నిర్మాణ పనుల వల్ల విద్యార్థినుల విద్యాభ్యాసానికి ఎలాంటి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, తరగతి గదుల కొరత లేకుండా చూడడంతో పాటు మిగిలిన పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.

కలెక్టర్ వెంట నాగర్‌కర్నూల్ మండల విద్యాధికారి కురుమయ్య, ఇన్‌చార్జి జీసీడీఓ నిర్మల, కేజీబీవీ ప్రత్యేక అధికారి స్వప్న, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**విద్యార్థుల భవిష్యత్తు కోసం బీజేపీ పోరాటం**

**నగర మేయర్ కొలగాని శ్రీనివాస్**




**కరీంనగర్ అక్షిత బ్యూరో:** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన "ఫీజుల బకాయి -- బీజేపీ లడాయి" కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు తో కలిసి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు రూ."12 వేల కోట్ల ఫీజు బకాయిలు" పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అందకపోవడంతో అనేక మంది విద్యార్థులు తమ విద్యా సర్టిఫికెట్లు పొందలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మరోవైపు కాలేజీ యాజమాన్యాలకు ఫీజు బకాయిలు అందకపోవడంతో సిబ్బందికి జీతాలు చెల్లించలేని పరిస్థితి ఏర్పడి, కొన్ని విద్యాసంస్థలు మూసివేత అంచున ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధానాన్ని కొనసాగిస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని విమర్శించారు.

"గల్లీ నుంచి అసెంబ్లీ వరకు" విద్యార్థుల సమస్యలపై బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను పూర్తిగా విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేసే వరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు. విద్యార్థులకు భరోసా కల్పించడంతో పాటు, ప్రభుత్వం మెడలు వంచేలా బీజేపీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతుందని అన్నారు.విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం ఆగదని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు కుండె గణేష్ , జిల్లా ఇన్‌చార్జ్ శాంత కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం, మాజీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సంఘ నరేష్, మాజీ ఎమ్మెల్యే శోభక్క, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు తో పాటు కార్పొరేటర్లు, విద్యార్థులు, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామన్నపేటలో సెప్టెంబర్ 12న జాతీయ లోక్ అదాలత్

**రాజీ ద్వారా పరిష్కారం - సత్వర న్యాయం**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** ప్రజలకు సత్వర న్యాయం అందించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించేందుకు జాతీయ లోక్ అదాలత్‌ను సెప్టెంబర్ 12, 2026న రామన్నపేట కోర్టుల న్యాయ పరిధిలో నిర్వహించనున్నట్లు న్యాయాధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మండల న్యాయ సేవా కమిటీ, రామన్నపేట చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జి. సబిత మాట్లాడుతూ.. రామన్నపేట కోర్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న రాజీ చేసుకునే అవకాశం ఉన్న క్రిమినల్, సివిల్, చెక్ బౌన్స్, కుటుంబ వివాదాలు, బ్యాంకింగ్ మరియు ఆర్థిక వివాదాలు, మోటార్ వాహన ప్రమాద పరిహార కేసులు తదితర కేసులను ఇరుపక్షాల సమ్మతితో లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వల్ల కక్షిదారులకు సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు వివాదాలకు స్నేహపూర్వకంగా, త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.

కోర్టుల్లో ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న కేసులతో పాటు, లోక్ అదాలత్ పరిధిలో పరిష్కరించదగిన వివాదాలను కూడా సంబంధిత న్యాయవాదుల సహకారంతో పరిష్కరించుకునే అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కావున రామన్నపేట కోర్టుల న్యాయ పరిధిలోని కక్షిదారులు, న్యాయవాదులు, ప్రజలు సెప్టెంబర్ 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకుని తమ కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవాలని న్యాయాధికారులు కోరారు.

## భూలక్ష్మి పథకం భూమి లేని కుటుంబాలకు భరోసా

**గుంజపడుగు హరిప్రసాద్**

**జిల్లా అధ్యక్షుడు**



**కరీంనగర్ అక్షిత న్యూస్:** తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవితమ్మ ప్రవేశపెట్టిన భూ లక్ష్మి పథకం పేదలు, నిరుపేదలు, రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాలు సహా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా రూపొందించిన మహా ప్రజా సంకల్పం. భూమి అనేది ప్రతి కుటుంబానికి భద్రత, ప్రతి ఒక్కరి ఆత్మగౌరవానికి ప్రతీక. భూమి లేని నిరుపేదలకు భూమి అందించడం, అర్హులైన ప్రతి కుటుంబానికి ఎకరాం స్థలం ఇవ్వడం ద్వారా సమాజంలో సమానత్వాన్ని బలోపేతం చేయడమే అవుతుంది.

భూలక్ష్మి పథకం అన్ని వర్గాల ప్రజలకు సమాన భూ హక్కులు మరియు సామాజిక న్యాయం దిశగా వేసిన ముందడుగు కావాలి. తెలంగాణలో ప్రతి పేద కుటుంబానికి భద్రత, ప్రతి అర్హుడికి న్యాయం, ప్రతి వర్గానికి సమాన గౌరవం లభించే వరకు తెలంగాణ రక్షణ సేన ప్రజల పక్షాన పోరాడుతుందని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

భూమిపైన ప్రతి అర్హుడికి హక్కు కల్పించడమే నిజమైన సామాజిక న్యాయం అదే తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవితమ్మ లక్ష్యం అని తెలంగాణ రక్షణ కరీంనగర్ జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు

ఈ విలేకరుల సమావేశంలో కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ అంకం శివరాణి, జిల్లా నాయకులు రంగరవేణి లక్ష్మణ్, కుతాడి శ్రీనివాస్, బాసవేణి రాజేందర్, మడిపల్లి వినిత్ పూసాల రణదీర్ తదితరులు పాల్గొన్నారు.

## మార్గదర్శి- రాజీవ్ గాంధీ

### ఘన నివాళులర్పించిన డా. కవ్వంపల్లి



**మానకొండూర్ అక్షిత న్యూస్:** భారత్‌లో సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి, దేశ ప్రగతికి దిశానిర్దేశం చేసిన దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ నేటి తరానికి మార్గదర్శిగా నిలిచారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు.

గురువారం మానకొండూర్ మండల కేంద్రంలోని పల్లెమీద నిర్వహించిన రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలో కంప్యూటర్, టెలికమ్యూనికేషన్ రంగాల అభివృద్ధికి రాజీవ్ గాంధీ విశేష కృషి చేశారని తెలిపారు. యువతకు అధిక ప్రాధాన్యం ఇచ్చి, ఆధునిక సాంకేతికతను ప్రజలకు చేరువ చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, దేశాన్ని ఆధునిక, సాంకేతిక శక్తిగా తీర్చిదిద్దేందుకు రాజీవ్ గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ముఖ్యంగా యువత రాజకీయాల్లోకి రావాలనే ఉద్దేశంతో 18 ఏళ్ల వయసు కలిగిన యువతీయువకులకు ఓటు హక్కు కల్పించారన్నారు.రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా ప్రస్తుతం కొనసాగుతున్న సర్ కార్యక్రమంలో అర్హులైన యువతను ఓటరుగా పేర్లు నమోదు చేయించాలన్నారు. రాజీవ్ గాంధీ జయంతి రోజున ఈ నమోదు కార్యక్రమం నిర్వహించడం శుభ పరిణామని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, మానకొండూర్ సొసైటీ చైర్మన్ నాగిశెట్టి రాజయ్య, పార్టీ నాయకులు మర్రి ఓదెలు యాదవ్, రామిడి తిరుమల్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం,కోండ్ర సురేష్, రేవెల్లి రాజలింగం, ఇర్ఫాన్, మడుపు ప్రేమ్ కుమార్, టి.నరేశ్, హరీష్, ఎడ్ల శ్రీధర్, మాతంగి సహదేవ్, బాకారపు సమ్మయ్య, టేకుమల్ల అంజయ్య, సంపత్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా

### ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ విద్యార్థుల్లో ఆందోళనకు కారణమవుతున్న జీవో నెంబర్ 97 పాలిటెక్నిక్ విద్యాసంస్థలను ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్లే చర్యలను నిలిపివేయాలని కోరుతూ వనపర్తి పాలిటెక్నిక్ విద్యార్థులు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసిన విద్యార్థులు జీవో నెంబర్ 97తో తమ విద్యా భవిష్యత్తుపై ఏర్పడుతున్న అనుమానాలు, శక్తి స్కీమ్‌కు సంబంధించిన అంశాలు, పాలిటెక్నిక్ విద్యాసంస్థలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాలపై తమ ఆందోళనను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. విద్యార్థుల సమస్యలను సానుకూలంగా విన్న ఎమ్మెల్యే జీవో నెంబర్ 97, శక్తి స్కీమ్‌కు సంబంధించిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి విద్యార్థులకు ఎలాంటి అన్యాయం జరగకుండా వారి భవిష్యత్తును కాపాడేందుకు ప్రభుత్వ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్తాను" అని స్పష్టం చేశారు.

# 18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ యువకుడు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

### ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి వజ్రాయుధం

### యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఫారం-6ను విడుదల చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకుడు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వనపర్తి రాజీవ్ గాంధీ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, యువతతో కలిసి ఫారం-6ను ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ.. దేశ యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించే చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నది రాజీవ్ గాంధీ నాయకత్వంలోని ప్రభుత్వం అని గుర్తు చేశారు. యువతకు దేశ భవిష్యత్తును నిర్ణయించే ప్రజాస్వామ్య హక్కును అందించాలన్న రాజీవ్ గాంధీ దూరదృష్టికి ఇది నిదర్శనమని అన్నారు. అనంతరం రాజ్యాంగంలోని 61వ సవరణ ద్వారా ఓటు వయస్సు 21 నుంచి 18 సంవత్సరాలకు తగ్గింది. ఓటు హక్కు ప్రతి పౌరుడి చేతిలో ఉన్న వజ్రాయుధం లాంటిదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మన ప్రాంతానికి, రాష్ట్రానికి, దేశానికి మంచి నాయకత్వాన్ని ఎన్నుకునే శక్తి ఓటు ద్వారా ప్రజలకు లభిస్తుందని అన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ముఖ్యంగా తొలిసారి ఓటు హక్కు పొందుతున్న యువత తమ బాధ్యతను గుర్తించి ఓటు నమోదు చేసుకోవడంతో పాటు ఎన్నికల సమయంలో తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఒక్క ఓటు చిన్నదిగా కనిపించినా ప్రజల భవిష్యత్తును నిర్ణయించే గొప్ప శక్తి దానికి ఉందని మేఘారెడ్డి అన్నారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, అభివృద్ధి కోసం పనిచేసే మంచి నాయకత్వాన్ని ఎన్నుకోవడం ప్రతి ఓటరి బాధ్యత అని స్పష్టం చేశారు. యువత దేశ భవిష్యత్తుకు దిక్సూచి లాంటిదని, ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో యువత పాత్ర కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ యువతపై ఉంచిన నమ్మకాన్ని స్ఫూర్తిగా తీసుకుని యువత ప్రజాస్వామ్య వ్యవస్థలో చురుకైన భాగస్వాములు కావాలని కోరారు. యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు గ్రామాలు, పట్టణాలు, విద్యాసంస్థల పరిధిలో 18 ఏళ్లు నిండిన యువతను గుర్తించి ఫారం-6 ద్వారా ఓటు నమోదు చేసుకునేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. అర్హత ఉన్న ఎవ్వరు కూడా ఓటు హక్కుకు దూరం కాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, ఎన్ఎస్ యుఐ నాయకులు, శ్రీకాంత్, దివాకరు యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరిలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

### దేశ నిర్మాణంలో రాజీవ్ గాంధీ పాత్ర మరవలేనిది

### తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

### కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు సుంకరి జనార్ధన్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** తిరుమలగిరి మండల కేంద్రంలో భారత నిర్మాణ శిల్పి, టెక్నాలజీ విశ్వకర్త, యువత స్ఫూర్తి ప్రదాత, భారతరత్న, దేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆదేశాల మేరకు, తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరి జనార్దన్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు సుంకరి జనార్ధన్, తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ మాట్లాడుతూ.. దేశాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వైపు నడిపించిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. నేటి తరం అనుభవిస్తున్న ఐటీ విప్లవానికి, కమ్యూనికేషన్ రంగానికి ఆయనే పునాది వేశారన్నారు. 18 ఏళ్లకే యువతకు ఓటు హక్కు కల్పించి రాజకీయాల్లో యువ భాగస్వామ్యాన్ని పెంచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. దేశ సమగ్రత కోసం, సమాజ అభ్యున్నతి కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలను వారు స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్ నాయక్ , తిరుమలగిరి టౌన్ ప్రెసిడెంట్ పేరాల వీరేష్, తిరుమలగిరి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌ఛార్జులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, ఇతర అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కాజీపేటలో కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలి

### రైల్వే జీఎంను కలిసి వినతిపత్రం అందజేసిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



**కాజిపేట్, అక్షిత ప్రతినిధి :** కాజీపేట కేంద్రంగా కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య కోరారు. ఈ మేరకు గురువారం సికింద్రాబాద్‌లోని దక్షిణ మధ్య రైల్వే కార్యాలయంలో జనరల్ మేనేజర్‌ను స్వయంగా కలిసి వినతిపత్రం అందజేశారు. కాజీపేట డివిజన్ ఏర్పాటు ఆవశ్యకతను, ఈ ప్రాంతానికి ఉన్న రైల్వే ప్రాధాన్యతను జీఎంకు వివరించారు.

కాజీపేట జంక్షన్ దక్షిణ మధ్య రైల్వేలో అత్యంత కీలకమైన జంక్షన్‌గా ఉన్నప్పటికీ, దానికి తగిన స్థాయిలో అభివృద్ధి జరగడం లేదని వరంగల్ ఎంపీ పేర్కొన్నారు. కాజీపేట కేంద్రంగా ప్రత్యేక రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలన్న డిమాండ్ చాలా కాలంగా ఉందని, రైల్వే ఉద్యోగులు, ప్రయాణికులు, రైల్వే వినియోగదారులు కూడా ఈ డిమాండ్‌ను కోరుతున్నారని తెలిపారు.

ఇటీవల రైల్వే జోన్లు, డివిజన్ల పునర్వ్యవస్థీకరణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల నేపథ్యంలో కాజీపేట డివిజన్ అంశాన్ని కూడా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. కొత్త రైల్వే జోన్, డివిజన్ల ఏర్పాటు జరుగుతున్న సమయంలో దక్షిణ మధ్య రైల్వే పరిధిలో కాజీపేటను ప్రత్యేక డివిజన్‌గా ఏర్పాటు చేస్తే పరిపాలనా సామర్థ్యం పెరగడంతో పాటు రైల్వే కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చని వివరించారు.

కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు వరంగల్ ప్రాంత ప్రజల చిరకాల డిమాండ్ అని, దీనిపై రైల్వే శాఖ సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఎంపీ జీఎంను కోరారు. కాజీపేట డివిజన్ ఏర్పాటుకు సంబంధించి అవసరమైన ప్రతిపాదనలను పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు.